జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
బుధవారం 1 ఏప్రిల్ 2026 పేజీలు : 14





2 లో..

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

### షెడ్యూల్డ్ కులాల సమస్యల పరిష్కారానికి జిల్లా విజిలెన్స్

# మానిటరింగ్ కమిటీ కృషి చేయాలి




## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ మార్చి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి): షెడ్యూల్డ్ కులాలు, తెగల వారి సమస్యల పరిష్కారానికి ఎస్ సి, ఎస్టీ జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ఎస్ సి, ఎస్ టి అట్రాసిటీ కేసుల జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టి లపై దాడులతో పాటు, అస్పృశ్యత నివారణకు కేంద్ర ప్రభుత్వం ...మిగతా 2లో

## నగర ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి


12 లో..



## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నాంపల్లి,మార్చి,31(ప్రజా జ్యోతి):ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మండలంలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 77 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఇందుకుగాను రూ. 28 లక్షల 48 వేల 500 వందలు లబ్ధి చేకూర్చడం జరిగింది.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం అన్నారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మహిళా నాయకులు పాల్గొన్నారు.

### ఉచిత బస్సు పథకం వల్ల భారీ

# స్థాయిలో ఆర్థిక ఆదా

ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు

ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నాం

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి

నల్గొండ మార్చి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి) : ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా, బలమైన అడుగు అని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్గొండ ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో పదివేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా ప్రయాణించిన మహిళలకు నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లాలో మహిళల కు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం ...మిగతా 2లో

# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

## – డిఈవో బొల్లారం బిక్షపతి

**హాలియా,మార్చి31(ప్రజా జ్యోతి)**

వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని నల్లగొండ జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి సూచించారు. మంగళవారం ఆయన హాలియాలోని బీసీ ఎస్సీ విద్యార్థినుల వసతి గృహాలను తనిఖీ చేశారు.వంట గదులలో బియ్యం కూరగాయల నాణ్యత ఎలా ఉందని ఆరా తీశారు.వసతి గృహాల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థినులను ఆప్యాయంగా పలకరించారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజనం గురించి అడిగి తెలుసుకున్నారు.కడుపునిండా తినాలని బాగా తింటేనే శారీరకంగా దృఢంగా ఉంటారని తెలిపారు.పెండింగ్ లో ఉన్న సివిల్ పనులను గురించి అడిగి తెలుసుకుని సూచనలు చేశారు.కార్యక్రమంలో ఆయన వెంట ఎంఈఓ ముచ్చర్ల సీనయ్య,హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా

(మొదటి పేజీ తరువాయి)

వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. జిల్లా స్థాయిలోనే సుమారు రూ.340 కోట్ల వరకు ఆదా జరగడం విశేషమని అన్నారు. ఈ పథకం వల్ల మహిళలు తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు. ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధి కి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు.అదే విధంగా ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మహిళలకు విద్యా శిక్షణ అందించి పరీక్షలు నిర్వహించామని,మహిళల్లో చదువు పట్ల చైతన్యం పెరుగుతుండటం ఆనందకరమని పేర్కొన్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్నామని, మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. త్వరలో అమలు కానున్న ఇందిరమ్మ బీమా పథకాన్ని కూడా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేషన్ కార్డుల ద్వారా ప్రతి ఇంటికి సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. జిల్లా మంత్రి చొరవతో ప్రజాప్రతినిధులందరూ కలిసి జిల్లా అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.10 వేల కోట్ల ఆదా సాధించారని చెప్పారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ఆర్టీసీ సదుపాయాల మెరుగుదల కోసం మంత్రి అవసరమైన ప్లాట్‌ఫామ్‌లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో ప్రతిరోజు ప్రయాణించే నలుగురు మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ సందర్భంగా ప్రయాణికురాలు కల్పన మాట్లాడుతూ, ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడుతుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జాన్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి, జిల్లా మహిళా సంక్షేమ అధికారి కృష్ణవేణి, సిడిపిఓ హరిత, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిపో మేనేజర్ రమణ హుస్సేన్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులాల సమస్యల పరిష్కారానికి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

(మొదటి పేజీ తరువాయి)

1989 లోనే చట్టం తీసుకువచ్చిందని, అనంతరం దానికి కొనసాగింపుగా వివిధ రకాల చట్టాలను చేస్తూ ఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాలో ఎస్సీ, ఎస్టీలపై జరిగిన ఆకృత్యాల కేసుల సమీక్ష, నివారణకు జిల్లా స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, నూతనంగా ఎంపికైన ఎస్సీ, ఎస్ టి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ల పై ఆకృత్యాల నివారణకు కృషి చేయాలని, అలాగే వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఎవరైనా ఎస్సీ, ఎస్టీల పై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, చట్ట ప్రకారం నమోదు చేసే కేసుల వివరాలు, అలాగే దాడులలో నష్టపోయిన వారికి చెల్లించే నష్టపరిహారం, కేసుల సమీక్ష, తదిత అంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు. అధికారులతో పాటు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీ, ఎస్టీల పై దాడుల నివారణతో పాటు, చట్టాలు, అంటరానితనం, నిర్మూలనపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. అలాగే గ్రామాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించి వారికి సత్వర న్యాయం చేకూర్చే విధంగా జిల్లా యంత్రాంగం దృష్టికి సమస్యలను తీసుకురావాలని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు గుర్తింపు కార్డులు జారీ చేస్తామని అయన తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ చట్ట ప్రకారం ఎవరిపైనా వివక్షత అన్నది చూపించకూడదని, అలా వివక్షత చూపించిన వారిపై కేసులు నమోదవుతాయని, ప్రత్యేకించి ఎస్సీ, ఎస్టీ ల పై దాడులను నివారించేందుకుగాను ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసులు తమ దృష్టికి వచ్చిన వెంటనే కేసులు నమోదు చేస్తున్నామని, 60 రోజుల్లో విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పిస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ లపై దాడుల కేసుల విషయంలో సాక్షాలు, ఆధారాల బలంగా ఉన్నచోట దాడులకు పాల్పడ్డ వారిపై శిక్షలు పడిన సందర్భాలు చాలా ఉన్నట్లు వెల్లడించారు. ప్రతినెల చివరి పని దినం రోజున పౌరహక్కుల దినాన్ని నిర్వహించి ఎస్సీ, ఎస్టీలపై దాడుల నివారణ, అంటరానితనం నివారణ పై అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీ ల పై దాడులు దాడులు జరిగితే తమ దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ముఖ్యంగా దేవాలయ ప్రవేశం లేకపోవడం, దేవదాసి వ్యవస్థ, అంటరానితనం లాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకు వస్తే తగిన విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎంపికైన సభ్యులు బెజ్జం సైదులు, మల్లేష్ కుమార్, అనిత కుమారి, శ్రీనివాస్, భాస్కర్ నాయక్, భీరంపల్లి సైదులు, ధనలక్ష్మి లు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల కేసుల విషయంలో సత్వర న్యాయం జరిగేలా చూడాలని, సమాజంలో ఇంకా అక్కడక్కడ ఎస్సీల పట్ల చిన్నచూపు చూస్తున్నారని, ఎస్సీల సమస్యలను పట్టించుకోవాలని, అలాగే ఎస్సీ, ఎస్టీ దాడుల కేసులలో తక్షణమే చర్యలు తీసుకునేలా చూడాలని, గ్రామాలలో కొన్ని కేసులు





పోలీస్ స్టేషన్ వరకు కూడా రానివ్వకుండా చూస్తున్నారని, ప్రభుత్వం తరఫున ఎస్సీ, ఎస్టీలలో భరోసా కల్పించేలా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఈ విషయాల పట్ల తెలియని వారికి అవగాహన కల్పించాలని, ఎస్సీ, ఎస్టీల పై దాడులు జరగకుండా చూడాలని, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో రహదారులు, మురికి కాల్వలు సరిగా లేవని, ఎస్సీ కుటుంబాలకు ఇప్పటికీ సరైన టాయిలెట్ సౌకర్యం లేవని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, ఆర్డీవోలు ,డిఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# హైదరాబాద్‌లోని జయలలిత నివాసం సీజ్

**హైదరాబాద్,**

తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు చెందిన ఇల్లు సీజ్ అయింది. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమ వారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీం4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. నిన్న(సోమవారం) జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయ లలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయి తీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయల లితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చా లని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్.. బెంగాల్ నుంచి పోటీ

న్యూఢిల్లీ: టెన్నిస్ దిగ్గజ క్రీడాకారుడు, 18 గ్రాండ్ స్లామ్ టైటిల్స్ విజేత లియాండర్ పేస్ భారతీయ జనతా పార్టీ లో మంగళవారంనాడు చేరారు. కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, సుకాంత మజుందార్ సమక్షంలో పార్టీ ప్రధాన కార్యాలయంలో ఆయన కాషాయ కండువా కప్పుకున్నారు.

# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**కోదాడ టౌన్, మార్చి31 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు 190 వ అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు ఆకుల నారాయణ గుప్త జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఉదయలక్ష్మి,ఇతర దాతలు సహకారంతో ఆలయ కమిటీ సభ్యులు అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య,అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, కృష్ణమూర్తి, సెక్రటరీ కోట తిరుపతయ్య, శిరీష,జాయింట్ సెక్రటరీ బ్యాటరీ చారి, ఉమామహేశ్వరరావు, పెద్ది శేషు, పాల్గొన్నారు.



# భవాని నగర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



**కోదాడ టౌన్, మార్చి31 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని 19 వ వార్డు భవాని నగర్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని స్థానిక కౌన్సిలర్ కొల్లా కోటిరెడ్డి అన్నారు. మంగళవారం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో ఇటీవల కోదాడ పబ్లిక్ క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యదర్శి పోటు రంగారావు, సంయుక్త కార్యదర్శి కోటమర్తి విద్యాసాగర్ రావులతో పాటు, శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ నూతన అధ్యక్షులు ముంద్ర రామారావు, కార్యదర్శి డి. హాజీ నాయక్ లను రిటైర్డ్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, వార్డు పెద్దలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కోటిరెడ్డి మాట్లాడుతూ వార్డులోని ప్రముఖులు ఉన్నత పదవులు చేపట్టడం గర్వకారణమన్నారు. వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి,వెంకటేశ్వర రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, తమ్మనబోయిన వీరబాబు, డేగ శ్రీధర్, పంతంగి నరేష్, దిరిశాల కోటేశ్వరరావు, మారెళ్ళ వెంకటరెడ్డి, రిటైర్డ్ ఎస్సై పులి వెంకటేశ్వర్లు, వాకా సుదర్శన్ రెడ్డి, చిగురుపాటి వరప్రసాద్,తాళ్ల అశోక్, కలగట్ల బ్రహ్మారెడ్డి, తిగుళ్ల నాగేశ్వరరావు, గుండపునేని వేణు, సత్యనారాయణ రెడ్డి, కొనకంచి నాగేశ్వరరావు, వీరేపల్లి రామారావు, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### వాతావరణంలో మార్పులతో ఆందోళనలో రైతులు

### రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్

**కోదాడ టౌన్, మార్చి31 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని తమ్మరలో ఆయన రబి సీజన్లో ధాన్యం పండించి ఆరబోసుకున్న రైతుల ధాన్యాన్ని పరిశీలించి మాట్లాడారు. వరి పంట కోతలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా నేటి వరకు అధికారులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. వర్షాలు వాతావరణం అనుకూలంగా



లేనందున రైతులు ఇబ్బందులు పడకుండా అత్యవసరంగా ధాన్యాన్ని కొనుగోలు చేసి వెంటనే మిల్లులోకి తరలించాలన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ పట్టాలను అందుబాటులో ఉంచడంతోపాటు, సెంటర్లలో మౌలిక సదుపాయాలు కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట రైతులు వీరేపల్లి కృష్ణమూర్తి, కనగాల రవి, వెంకటేశ్వర్లు, సైదులు రైతు కూలీలు పాల్గొన్నారు.

# మోత్కూర్‌లో 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**మోత్కూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని 8వ వార్డ్ అంగడి బజార్‌లో 100 కెవి ట్రాన్స్‌ఫార్మర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యుత్ సమస్యలను తగ్గించేందుకు ఈ ట్రాన్స్‌ఫార్మర్ ఉపయోగపడుతుందని, స్థానిక ప్రజలకు మెరుగైన విద్యుత్ సరఫరా అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పన్నాల శ్రీవిద్య శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, వెంకన్న, ఏఈ ప్రభాకర్, ఏడి బాలు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ కార్యక్రమాన్ని స్వాగతించారు.

# జీవో 60ను రద్దు చేయాలి

### రేడియం స్టిక్కర్ల దోపిడీని అరికట్టండి.మంత్రి పొన్నం ప్రభాకర్‌కు రామినేని శ్రీనివాసరావు వినతి

**కోదాడ టౌన్,మార్చి31 (ప్రజా జ్యోతి):**

రవాణా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర లారీ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు మంగళవారం సచివాల యంలో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. వివాదాస్పద జీవో నెంబర్ 60ను తక్షణమే రద్దు చేయాలని ఆయన మంత్రిని కోరారు. ముఖ్యంగా రేడియం స్టిక్కర్ల పేరిట లారీ యజమానులను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వెయ్యి రూపాయలు విలువ చేసే రేడియం స్టిక్కర్లకు ప్రభుత్వం ఏజెన్సీల పేరిట ఆరు వేల వరకు వసూలు చేయడం అన్యాయమని, ఈ విధానాన్ని మార్చాలని విజ్ఞప్తి చేశారు.రేడియం స్టిక్కర్లను యజమానులే స్వయంగా వేసుకు నేలా అనుమతించాలని కోరారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో రోడ్లపైకి వచ్చి ప్రత్యక్ష ఆందోళనలు, ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు.



# ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన డ్రైవర్ కుటుంబానికి అండగా సర్పంచ్... ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆరే సురేందర్ రెడ్డి

**మునగాల మార్చి 31 ప్రజా జ్యోతి**

మాధవరం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కొడమగుండ్ల కిరణ్ కుమార్ ఇటీవల జరిగిన ద్విచక్ర వాహన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. లారీ ఢీకొనడంతో జరిగిన ఈ ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కుటుంబానికి ఆధారంగా ఉన్న కిరణ్ కుమార్ ఆకస్మిక మరణంతో ఆయన కుటుంబ సభ్యులు దుఃఖంలో మునిగిపోయారు. మృతుడి భార్య సాహితి మరియు కుటుంబ సభ్యులు ఆవేదనలో ఉన్న ఈ సమయంలో గ్రామ ప్రజలు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.



కుటుంబానికి ప్రధాన ఆదారంగా ఉన్న వ్యక్తిని కోల్పోవడంతో వారి పరిస్థితి దయనీయంగా మారింది. ఈ నేపథ్యంలో మాధవరం గ్రామ సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి స్పందిస్తూ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఎన్నికల సమయంలో శుభకార్యమో, అశు భకార్యమో ఏదైనా ప్రతి కుటుంబానికి తన వంతు సహాయం అందిస్తానని ఇచ్చిన హామీని గుర్తుచేసుకుంటూ, అదే మాటను నిలబెట్టుకున్నారు. ఈ క్రమంలో కిరణ్ కుమార్ కుటుంబానికి అండగా నిలుస్తూ ఆయన భార్య సాహితికి రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్థులు సర్పంచ్ ఆరే సురేందర్ రెడ్డి చేసిన ఈ సహాయాన్ని అభినందిస్తూ, ఇలాంటి సమయంలో కుటుంబానికి అండగా నిలవడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు.

# బీసీ గురుకుల ఘటనపై రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్కు ఫిర్యాదు చేసిన న్యాయవాది కట్ట శ్రీకాంత్ రెడ్డి

మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ): నల్గొండ జిల్లా మిర్యాలగూడ శ్రీనివాస్ నగర్ లో ఉన్న దామరచర్ల బీసీ బాలికల గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న అమానుష ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీసింది. పాఠశాలలో మెనూ నాణ్యత మరియు పరిమాణంపై ప్రశ్నించిన చిన్నారులపై కేర్ టేకర్ గా వున్నఉపాధ్యాయురాలు, ప్రిన్సిపాల్ ఆగ్రహంతో మోకాళ్లపై కూర్చోబెట్టి అవమానపరచడం, వారికి భోజనం ఇవ్వకుండానిరాకరించడం వంటి చర్యల పై న్యాయవాది, సామాజిక కార్యకర్త కట్ట శ్రీకాంత్ రెడ్డి మంగళవారం తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి ని కలిసి అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు తమ హక్కుల కోసం ప్రశ్నించడం నేరం కాదు. అలాంటి సందర్భంలో వారిని శారీరకంగా మరియు మానసికంగా వేధించడం అమానుషం. ఇది బాలల హక్కులపై ఘోర ఉల్లంఘన అని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత గురుకుల ఉపాధ్యాయురాలు, ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, పాఠశాలలో హింస రహిత వాతావరణం కల్పిస్తూ, మిడ్-డే మీల్ నాణ్యతపై కఠిన పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అతను కమిషన్ ముందు క్రిందచుపిన ముఖ్యమైన డిమాండ్లు ఉంచినట్లు తెలిపారు బాధిత చిన్నారులకు తక్షణ రక్షణ మరియు కౌన్సెలింగ్ కల్పించాలన్నారు. ఘటనపై బాధ్యత వహించాల్సిన ఉపాధ్యాయుల పాత్రపై కూడా విచారణ జరపాలి పాఠశాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణను పెంచాలన్నారు. మెనూ అమలుపై ప్రత్యేక ఆడిట్ నిర్వహించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. ఈ అంశంపై కమిషన్ సానుకూలంగా స్పందించి, బుధవారం సంఘటన స్థలానికి వచ్చి బాధిత ఘటనపై ప్రత్యక్ష విచారణ చేపట్టనున్నట్లు తెలియజేసినట్లు ఆయన పేర్కొన్నారు.



# దత్తప్పగూడెం గ్రామంలో సీసీ రోడ్ పనులకు శంకుస్థాపన

మోత్కూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని దత్తప్పగూడెం గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామంలోని మూడో వార్డులో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ. 5,00,000 నిధులతో ముత్యాలమ్మ గుడి వరకు సీసీ రోడ్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవనీయులు మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరై పనులను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా ఈ రోడ్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మూడో వార్డు సభ్యులు ముక్కెర్ల మత్స్యగిరి మాట్లాడుతూ, తమ వార్డుకు సీసీ రోడ్ మంజూరు చేయించడంతో పాటు పనులు ప్రారంభానికి సహకరించిన దత్తప్పగూడెం గ్రామ సర్పంచ్ గుండు యాదగిరి మరియు ఉప సర్పంచ్ ఇటుకల ఎల్లమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తున్నారని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వార్డులో సమస్యలు పరిష్కరిస్తాం

## మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్

ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆలేరు పట్టణ కేంద్రంలో నాలుగో వార్డులో కౌన్సిలర్ బీజాని కళ్యాణి మధు ఆధ్వర్యంలో వార్డుల సమస్యల పరిష్కరించడంలో మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ హాజరై మాట్లాడుతూ వార్డులో పార్టీలకు అతీతంగా పనిచేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. వార్డులో అన్ని పనుల గురించి వార్డులో సమస్యలపై పర్యవేక్షించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మంగ నరసింహులు, కటకం ఆంజనేయులు సీస సత్తయ్య, బెదరకోట దుర్గేష్, గట్టు శ్రీనివాస్, దుడుక గణేష్, కటకం సిద్దిరాజు, వెంకటేష్ శ్రీను యూత్ సభ్యులు అంజన్ కుమార్, టింకు ,నవీన్, తదితరులు పాల్గొన్నారు



# బాలల హక్కులపై అవగాహన సదస్సు



హాలియా,మార్చి31(ప్రజా జ్యోతి)

ప్రజా పాలన 99 రోజులలో భాగంగా మంగళవారం అనుముల మండలంలోని ఇబ్రహీంపేట కొరివేని గూడెం గ్రామాలలో బాలల హక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాలు, అక్రమ దత్తత, శిశు విక్రయాలు బాల కార్మికులు, స్కూల్ డ్రాప్ అవుట్ వంటి పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడవల్లి వంశీకృష్ణ, పేర్ల సుమతి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏ. పావని, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఎన్ మహేష్, జిపిఓ రామచంద్రయ్య, ప్రధానోపాధ్యాయులు సైదులు, ఏఎన్ఎం పూల కళ, ఆశా వర్కర్ ధనమ్మ, అంగన్వాడీ టీచర్స్ ఫరిజాన, భాజిద, గౌసియా, సునీత గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# 1104 సబ్ డివిజన్ లీడర్ గుమ్మడి ఆంజనేయులు మృతి

ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు సబ్ డివిజన్కు చెందిన యాదగిరిగుట్ట సెక్షన్ విద్యుత్ శాఖ లైన్మెన్ 1104 సబ్ డివిజన్ లీడర్ గుమ్మడి ఆంజనేయులు ప్రమాద వశాత్తూ మంగళ వారం మరణించారు. ఆంజనేయులు మృతదేహాన్ని యాదాద్రి జిల్లా 1104 నాయకత్వం పరామర్శించి, 1104 యూనియన్ జెండాతో పూలమాలలు అర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పడిగం యాదగిరి, జిల్లా కార్యదర్శి ఎస్. అమర్నాథ్ మాట్లాడుతూ 1104 యూనియన్ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని అన్నారు. ప్రతి కార్మిక సమస్య పరిష్కారం కోసం ప్రధాన సమస్య ఈపీఎఫ్ నుండి జీపీఎఫ్ సాధన కోసం బలంగా పోరాడిన ఆయన, కార్మికుల హక్కుల కోసం అహర్నిశలు కష్టపడ్డారని గుర్తు చేశారు. ఏ కార్మికునికి కష్టం వచ్చినా "నేనున్నాను" అని ముందుండి ధైర్యం ఇచ్చే నాయకుడిగా అందరి హృదయాల్లో నిలిచిపోయారన్నారు ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 1104 నాయకులు జె. వెంకటేశం, మిర్జా షకీల్ బేగ్, రమేష్ రెడ్డి, పంపార సత్యనారాయణ, ఎన్. నరసింహ, గుణగంటి బాబుగౌడ్, ఎల్ ఎం డి శ్రీనివాస్ యాదగిరిగుట్ట సెక్షన్ లీడర్ బెజ్జంకి రామిరెడ్డి, ఆలేరు సెక్షన్ లీడర్ జె. యాదగిరి, రమేష్, నగేష్, శ్రీనివాస్, ప్రకాష్, సత్తయ్య బాబూరావు ,తదితర ఉద్యోగులు బాధాతప్త హృదయాలతో పాల్గొన్నారు.



# మద్యం తాగి వాహనాలు నడపొద్దు

మోటకొండూర్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్



**ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి**

మద్యం తాగి రోడ్లమీద వాహనాలు విచ్చలవిడిగా నడపకూడదని అలా నడిపినట్లయితే వారిపై కేసులు నమోదు చేస్తామని మోట కొండూరు మండల సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో వాహనదారులకు అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలిమెంట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. మద్యం తాగి వాహనాలు నడపకూడదన్నారు. మైనర్ లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశరక్షణ లో తొలి అడుగు ఎన్ సి సి

**ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి**

విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, దేశ రక్షణలో తొలి అడుగు ఎన్ సి సి నే అని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2026–27 సంవత్సరానికి గాను మంగళవారం పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెఫన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు. అంతేకాకుండా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కూడా లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 67 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 49 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు ఇన్స్ట్రక్టర్ అజీమ్ అలీ, హావల్దార్ ఉద్దవ్ తాన్ శెట్టి, ఉపాధ్యాయ బృందం, కాడెట్లు వినయ్ మనోజ్, సంజయ్, రిత్విక్, వరుణ్, రేచల్, భార్గవి, భవాని తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు రక్షణ కరువైన బిజెపి పాలిత రాష్ట్రాలు

## యాదాద్రి భువనగిరి జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి

**ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి**

ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ గారు మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క గారి ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ మహిళలపై మరియు బాలికలపై జరుగుతున్న నేరాలు హత్యాచారాలకు ఆగడాలు లేకుండా పోయాయని నిందితులకు రక్షణ కల్పిస్తున్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి తెలుస్తుంది. బిజెపి మంత్రులు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు. ప్రజ్వల్ రేవన్న లాంటి మూర్ఖుల వలన ఎన్నో కుటుంబాలు ఆశువులు భాషాయాని కేంద్ర యూనియన్ పెట్రోలియం గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్ పూరి లాంటి కీచకుల వలన రేపిస్టు జెఫ్రీ ఎక్స్టైన్ తో హర్దీప్ సింగ్ పూరి లాంటివారు చిన్నారులను లైంగికంగా మానసికంగా. శారీరకంగామానసికంగా వేధింపులకు గురి చేశారని వారికి న్యాయం చేయాలని ఇలాంటి వారికి దేశప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని నీలం పద్మ విమర్శించారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వ పాలిత ప్రాంతాల లోనే మహిళలకు మరియు బాలికలకు రక్షణ కరువైంది అన్నారు. బిజెపి కి చెందిన 44 మంది ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు మహిళల పైన అత్యాచార లైంగిక వేధింపుల కేసులో ఉన్నారని వారు అన్నారు. ఈ విషయంలో బిజెపి ప్రభుత్వంలోని మహిళా మంత్రులు కూడా ఎందుకు మౌనంగా ఉన్నారని వారు అన్నారు. ఈ బీజేపీ మోదీ ప్రభుత్వ పాలనలో జరిగిన కొన్ని దాడులను గురించి ఈ సందర్భంగా మీడియా ముందుకు తీసుకువచ్చారు. అవి జఫ్రీ ఎస్టీమ్స్ ఫైల్స్ లో ప్రధాని మోదీ, అంబానీ, కేంద్ర పెట్రోలియం మంత్రి అర్దీప్ సింగ్ పూరి పేర్లు ఉండటం మన దేశ దౌర్భాగ్యం అన్నారు. గోవాలో బిజెపి కౌన్సిలర్ కొడుకు బాలికలను అత్యాచారానికి గురిచేసిన కేసు, మహారాష్ట్రలో 58 మంది మహిళలను అత్యాచారానికి గురిచేసిన అశోక్ కరత్ కేసు. ఉత్తరాఖండ్ అంకిత బండారి హత్య కేసు. ఉన్నావ్ అత్యాచార కేసు . హిమాచల్ ప్రదేశ్ లో ఒక ఎమ్మెల్యే మైనర్ బాలికపై హత్యాచారానికి పాల్పడిన కేసు. హర్యానా మహిళ కోచ్ ను వేధింపులకు గురిచేసిన సందీప్ సింగ్, అలాగే కుల్దీప్ సింగ్. ఇలా ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల పైన వెంటనే



చట్టపరమైన చర్యలను తీసుకోవాలని మా మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నాము అని అన్నారు. బేటి పడావో బేటి బచావో అన్న మోదీ గారు మీ పాలనలో మహిళలకు మరియు బాలికలకు రక్షణ ఎక్కడ ఉంది అని నిలదీశారు. ఇప్పటికైనా మోడీ గారు చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందు బాధితులకు న్యాయం చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులకు న్యాయం దొరికే వరకు దేశవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ తరపున మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి. బ్లాక్ ప్రెసిడెంట్స్ సుధా నాగలక్ష్మి వినోద. మండల ప్రెసిడెంట్స్. టౌన్ ప్రెసిడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్,ఎస్పీలకు అంబేద్కర్ చిత్రపటం అందించిన బెజ్జం సాయి

**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):**

జిల్లా కలెక్టరేట్ లో మంగళవారం జరిగిన జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యుడు దిలావర్ పూర్ సర్పంచ్ బెజ్జం సైదులు (సాయి) ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ధనావత్ భాస్కర్ నాయక్, బూరుగు శ్రీను, ఏకుల అనిత, భీమనపల్లి సైదులు, పాండెం అనిల్ సుంకు ధనలక్ష్మి, మల్లేష్ కుమార్ లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఎస్పి శరత్ చంద్ర పవార్ లకు భారత్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీలపై దాడులు చేస్తే ఎలాంటి సెక్షన్ల కింద కేసులు నమోదవుతాయో, దాడుల్లో నష్టపోయిన వారికి అందించే నష్టపరిహారం, కేసుల సమీక్ష తదితరాంశాలన్నింటిని కూలంకషంగా సభ్యులకు వివరించారు. మానిటరింగ్ కమిటీ సభ్యులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి ఎస్సీ ఎస్టీలపై దాడుల నివారణతో పాటు అంటరానితనం నిర్మూలన పై,చట్టాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కమిటీ సభ్యులు ఎస్సీ ఎస్టీ లపై జరిగే దాడులను అరికట్టేందుకు కృషి చేస్తామని, వారు అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై అశోక్ రెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శశికళ, పలువురు ఆర్డీవోలు, డీఎస్పీలు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలి

**– వి హెచ్ పి జిల్లా కార్యదర్శి గంజి సుధాకర్**

**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలో ఈ నెల 2న విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వీర హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నల్లగొండ విభాగ్ కార్యదర్శి గంజి సుధాకర్ కోరారు.





మంగళవారం పట్టణంలోని స్థానిక శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణం నుండి కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ ముందస్తు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. పట్టణంలోని పురవీధులలో జైశ్రీరామ్, జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ వాడవాడనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఇంటికో హిందువు చొప్పున తరలివచ్చి హనుమాన్ విజయ యాత్రను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షుడు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, నగర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్, బజరంగ్ దళ్ సంయోజక్ మోరబోయిన నవీన్, మహేందర్,ఆవుల నరేష్, కిరణ్ రాజు, నాగరాజు, గొల్ల గోపు సాయిలు, శశి కుమార్ డాక్టర్ ప్రకృతి అంజయ్య, తల్లం వెంకన్న, కనపర్తి రాంప్రసాద్, నర్సింగ్ పటేల్,సతీష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్షన్స్ ఇచ్చే సెంటర్ను రహదారి బంగ్లాలో ఏర్పాటు చేయడం కోసం వినతిపత్రం అందచేసిన కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్



**ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి**

పెన్షన్స్ కోసం పోస్ట్ ఆఫీస్ కి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్న వృద్ధులు, మహిళలు,వికలాంగుల కోసం ఒకటవ వార్డు కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు తహసిల్దార్ కి మరియు మున్సిపల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. ఈ వినతి పత్రంలో వృద్ధులు,వికలాంగులు పోస్ట్ ఆఫీస్ కి వెళ్లడానికి రవాణా సౌకర్యాలు సరిగా లేవని అలాగే అండర్పాస్ పనులు కూడా పూర్తి కాకపోవడంతో వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారని, ఒకవేళ రైల్వే స్టేషన్ నుంచి వెళ్దామంటే కోతుల బెడద చాలా ఉందని తెలియజేశారు. ఈ విషయంపై వెంటనే స్పందించిన కమిషనర్ మరియు తహసిల్దార్ పోస్ట్ ఆఫీస్ కి ఫోన్ చేసి మరొక సెంటర్ ని ఒకటో వార్డులోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు పోస్ట్ ఆఫీస్ వారు సనుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.త్వరితగతిన స్పందించిన కమిషనర్ మరియు తహసిల్దార్ కి కౌన్సిలర్ పాకాల మౌనిక హరీష్ ధన్యవాదాలు తెలియజేశారు.

# మహిళలు ఇందిరమ్మ రాజ్య నిర్మాణంలో భాగస్వాములు కావాలి..!

## మహిళల ఆర్థిక బలోపేతం కోసం పెట్రోల్ బంకులు,ఆర్టీసీ బస్సుల అందజేత

## – ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):**

మహిళా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ ఇందిరమ్మ రాజ్య నిర్మాణంలో మహిళలు భాగస్వాములు కావాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ) అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ డిపోలో తెలంగాణ రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శుభాకాంక్షలు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం తో 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా పదివేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రయాణికులను , సహకార సంఘం మహిళలను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వం ఏర్పాటైన నాటినుండి మహిళా అభ్యున్నతి కోసం కృషి చేస్తుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం అందించడం ద్వారా మహిళలు ఎలాంటి ఆర్థిక ఇబ్బంది లేకుండా రాష్ట్రంలో ఎక్కడినుండి ఎక్కడికైనా ధైర్యంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. మహిళ సాధికారత సాధించేందుకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలు అందించడమే కాక, పెట్రోల్ బంకులు ఏర్పాటుచేసి, బస్సులు అందజేసి ప్రభుత్వం వారికి అండగా నిలబడుతుందన్నారు. 50 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన మిర్యాలగూడ బస్టాండ్ ప్రస్తుతం శిథిలావస్థలో ఉందని, పెరుగుతున్న ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని నూతన బస్టాండ్ నిర్మాణం చేయాలా లేక ఆధునీకరించి వస్తువులు పెంచాలా అనే విషయంపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించి అంచనాలు సిద్ధం చేస్తామన్నారు. త్వరలేని బస్టాండ్ రూపురేఖలు మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్ జావిద్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, గుడిపాటి నవీన్, డిపో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ భారతి బాయి, ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది ప్రయాణికులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్ సౌకర్యాన్ని వినియోగించాలి

## సర్పంచ్ బచ్చులకూరి శ్రీను

**గరిడేపల్లి,మార్చి 31(ప్రజా జ్యోతి):**

కల్మల్ చెరువు గ్రామ ప్రజల సౌకర్యార్థం మిర్యాలగూడ డిపో నుంచి మఠంపల్లి వరకు బస్సు సౌకర్యం ప్రారంభించామని సర్పంచ్ బచ్చులకూరి శ్రీను తెలిపారు.ఈ బస్సు ఉదయం, సాయంత్రం రెండు ట్రిప్పులు నడుస్తూ మిర్యాలగూడ డిపో నుంచి కల్మల్ చెరువు మీదగా మఠంపల్లి వరకు బస్సు సర్వీసు అందుబాటులో



ఉంటుందని తెలిపారు.విద్యార్థులు,గ్రామస్తులు, వ్యాపారస్తులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన నల్గొండ రీజినల్ మేనేజర్ కొణతం జాన్ రెడ్డికి గ్రామ సర్పంచ్ మరియు గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జనగామ జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలే

## ఐలమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

## రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి నరసయ్య



**అడ్డగూడూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)**

జనగాం జిల్లాను తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ పేరుగా మార్చాలని రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కెనపల్లి నరసయ్య అన్నారు. సోమవారం చాకలి ఐలమ్మ కుటుంబంతో కలిసి గన్ పార్క్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జనగాం జిల్లాకు ఐలమ్మ జిల్లాగా నామకరణం చేయాలని అన్నారు. చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంకు బండ్ పై పెట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు చాకలి ఐలమ్మ కుటుంబాన్ని ఆదుకొని వారి సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలోని 50 సంవత్సరాలు దాటిన రజక కులస్తులకు పెన్షన్ మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మముని మానవులు జంపయ్య, మనవరాలు సంధ్య, ఐలమ్మ,రమేష్, రాజు దుర్గాప్రసాద్, భవాని,సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో మహిళకు గాయాలు





**ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో వేణు కాంప్లెక్స్ గల్లీలో కోన్ రోజు శిరీష గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు అవసరం నిమిత్తం మంగళవారం మధ్యాహ్నం సమయంలో బయటికి రావడంతో గల్లీలో తిరుగుతున్న కుక్క ఒకసారి గా వారిపై దాడికి పాల్పడడంతో కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు ఆలేరు ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం తీసుకెళ్లగా అక్కడ ఇంజక్షన్ లేవని డాక్టరు చెప్పగా దగ్గరలో ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి తన బంధువులు తీసుకెళ్లారు అక్కడ కూడా ఇంజక్షన్ లేని పరిస్థితి కనబడింది వెంటనే డాక్టర్ హైదరాబాదులోని కోరంటి ఆసుపత్రికి తీసుకెళ్లాలని చెప్పారు. జిల్లా ఆస్పత్రిలోనే కుక్క కాటుకు ఇంజక్షన్ లేకపోవడం ఏమిటి అని చాలామంది ప్రశ్నిస్తున్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):**



మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామ శివారులో మంగళవారం ఎలాంటి అనుమతులు లేని ఇసుక ట్రాక్టర్ అదుపులోకి తీసుకున్నట్లు రూరల్ ఎస్సై ఎం.లక్ష్మయ్య తెలిపారు. వేములపల్లి మండలం కామేపల్లిగూడెం గ్రామానికి చెందిన ఉత్తర్ల గోపి మూసీ నది నుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ట్రాక్టర్లు ఇసుకను మిర్యాలగూడ వైపు తరలిస్తుండగా పెట్రోలింగ్ చేస్తున్న పోలీస్ సిబ్బంది కంటపడిందని ట్రాక్టర్ను, డ్రైవర్ను అదుపులోకి తీసుకొని స్టేషన్ తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ప్రభుత్వా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# చిన్ననాటి స్నేహం... కష్టకాలంలో నిజమైన తోడు

**గరిడేపల్లి,మార్చి 31(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో చిన్ననాటి స్నేహితులు చూపించిన మనసున్నతికి అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. తమతో కలిసి చదివిన స్నేహితుడు పిట్ట శ్రీను అనారోగ్యంతో మృతి చెందడంతో, అతని కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న తోటి స్నేహితులు వెంటనే ముందుకొచ్చారు. 1998--99 విద్యా సంవత్సరంలో గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన స్నేహితులంతా ఒక్కటై,తమ స్నేహబంధాన్ని కార్యరూపంలో చూపించారు. కలిసి రూ. 24,000 సేకరించి మంగళవారం మృతి చెందిన శ్రీను భార్యకు



అందజేశారు ఆపదలో ఉన్న కుటుంబాని కి అండగా నిలవడం ద్వారా నిజమైన స్నేహం ఏమిటో చాటి చెప్పారు. ఈ సహాయ కార్యక్రమం లో మండల టిడిపి అధ్యక్షుడు కీసరి నాగయ్య,మాచర్ల వెంకటేశ్వర్లు,కానుగు సోమయ్య, పెండెం పెద్ద రాంబాబు,కర్నాటి కవిత,కుక్కు నూరు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుతున్న చిలుకూరు గ్రామస్తులు

చిలుకూరు 31:( ప్రజా జ్యోతి )

మండల కేంద్రంలోని జెజె నగర్ కాలనీ కి చెందిన కందుకూరి గురవయ్య గత ఐదు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినాడు,యావత్ గ్రామాన్ని తీవ్ర విషాదం లో ముంచెత్తింది. నిరుపేద కుటుంబాని కి చెందిన గురవయ్య కి ఇద్దరు పిల్లలు ఆ కుటుంబం పెద్ద దిక్కు తండ్రి తల్లిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో మునిగిపోయింది.



కదిలించిన కష్టం.. కదిలిన గ్రామ ప్రజలు గురవయ్య కుటుంబాన్ని ఆదుకోవాలనే సంకల్పం తో గ్రామ యువకులు ప్రజలంతా తమ వంతు సాయం చేస్తూ ముందుకొస్తున్నారు, కుటుంబానికి అండగా ఉండాలని, మంగళవారం గ్రామానికి చెందిన కాంపాటి నాగరాజు, వారి కూతురు మహిమా రాణి అల్లుడు సురేష్ వారి కుటుంబానికి 2500 రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు అందించారు, మరియు యరగాని పూర్ణచంద్రరావు 50 కేజీల బియ్యాన్ని వారి కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు, వారి సాయంతో తద్వారా ఆ కుటుంబానికి చిన్నపాటి భరోసాను కల్పించారు. డబ్బు మనిషిని తిరిగి తీసుకురాలేదు, కానీ ఆ కుటుంబం ఈ కష్ట కాలం లో ఆదుకోవాలని వారు తెలిపారు. ?మానవ సేవయే మాధవ సేవ అని నిరూపిస్తూ, గురవయ్య కుటుంబం కోసం ముందుకు వచ్చిన గ్రామ యువకులని గ్రామస్తులు నీ మరియు పరిసర ప్రాంత ప్రజలు అభినందిస్తున్నారు.

# కూతురి పుట్టినరోజు సందర్భంగా రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ

**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):**

మాల మహానాడు నల్గొండ జిల్లా అధ్యక్షుడు బొప్పని నాగేష్ తన కూతురు అక్షయ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఏరియా హాస్పిటల్ లో పేషెంట్లకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. పిల్లలకు చిన్నతనం నుండే సామాజిక సేవ అలవాటు చేయాలని నాగేష్ కోరారు.



# ఎం ఎస్ ఎం ఈ ర్యాంపు కింద ఉద్యం రిజిస్ట్రేషన్ పై అవగాహన

ఆలేరు మార్చి 31 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని మహిళ సమైక్య భవనంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో ఉద్యం రిజిస్ట్రేషన్ అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈడీసీ మేనేజర్ కుమ్మరి కుంట్ల రంజిత్ కుమార్ హాజరై మాట్లాడుతూ వ్యాపారం ప్రారంభించుకోవాలనే ప్రతి ఒక్కరు ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకోవాలని దీనిద్వారా ప్రభుత్వం అందించే పలు రకాల సబ్సిడీలు రుణ సౌకర్యాలు ఇతర ప్రోత్సాగాలు పొందవచ్చని వివరించారు. కార్యక్రమం అనంతరం అక్కడికక్కడే కొంతమంది అభ్యర్థులను ఉద్యమం రిజిస్ట్రేషన్ చేసి మార్గదర్శనం చేశారు. అనంతరం ఏపీఎం సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు స్వయం సహా ఉపాధి చేపట్టుకున్నాలనే ప్రతి ఒక్కరు ఉద్యం రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు పొందాలన్నారు. ఈ సందర్భంగా 50 మందికి ఉద్యమం రిజిస్ట్రేషన్ చేసి సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మహేష్ సీసీ ఆనందు, సరస్వతి , నరసింహారెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు



# మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**నల్గొండ మార్చి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

మహనీయుల జయంతి ఉత్సవాలను వారి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించుకునేందుకు అందరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు. ఏప్రిల్ నెలలో నిర్వహించుకోనున్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, జ్యోతిబాపూలే, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ జయంతుల నేపథ్యంలో ఏర్పాట్ల చేయమై మంగళవారం








ఉదయాదిత్య భవన్లో వివిధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన ముందస్తు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహనీయుల జయంతి సందర్భంగా వారిని ఆదర్శంగా తీసుకొని ఆయా వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆయా వర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి అందరూ ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి, అంబేద్కర్ జయంతి లాంటి ఉత్సవాలను గ్రామస్థాయి నుండి మొదలుకొని జిల్లా స్థాయి వరకు నిర్వహించేందుకు సర్కులర్ జారీ చేస్తామని తెలిపారు. హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటామని, విద్యార్థులకు మహనీయుల చరిత్రను తెలియజేసేలా సందేశాలు ఏర్పాటు చేస్తామని, మహనీయుల జయంతి వేడుకల రోజున వివిధ పథకాల కింద లబ్ధిదారులకు వాటి ఫలితాలను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి అవసరమైతే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసే విషయం ఆలోచిస్తామన్నారు. అంతకుముందు ఎస్సీ, ఎస్టీ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్, బిఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే జయంతుల సందర్భంగా గ్రామస్థాయి మొదలుకొని జిల్లా స్థాయి వరకు కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లా స్థాయిలో నిర్వహించే కార్యక్రమాలకు జిల్లా అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని, జయంతుల సందర్భంగా లబ్ధిదారులకు చెక్కులు ఇతర ఆస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఎస్సీ, ఎస్టీల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించాలని కోరారు. స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదన కలెక్టర్ కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పి రమేష్, సాంఘిక సంక్షేమ డిడి శశికళ, గృహ నిర్మాణ శాఖ పీడి రాజకుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి సంజీవ్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి హాజరు కాగా, విశ్రాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, సంఘాల ప్రతినిధులు మాట్లాడారు.

# పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**హుజూర్ నగర్ మార్చి 31 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో నీ రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీ అంతర్గత రోడ్లు, సభాస్థలిని, మొక్కలు నాటడం, హెలిపాడ్ స్థలాన్ని పరిశీలించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ఆదేశించారు.మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్ట వద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని, అర్హత లేని వారికి ఈ జాబితాలో పేరు ఉండకూడదని అని స్పష్టం చేశారు. అత్యంత అర్హులైన వారికి ప్రాధాన్యం ఇచ్చి, సూక్ష్మంగా పరిశీలించి



ఎటువంటి అవకతవకలకు తావు లేకుండా ఈ ప్రక్రియ చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ, మిషన్ భగీరథ కరుణాకర్ రెడ్డి, తహసిల్దార్ కవిత, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు



# రామన్నపేట ను నియోజకవర్గంగా చేయాలి నకిరేకంటి మొగులయ్య.

**రామన్నపేట మార్చి 31 ప్రజా జ్యోతి.**



రాష్ట్రంలో నియోజకవర్గాల పునరుద్ధరణ లో భాగంగా రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరుతున్నాను గతంలో నియోజకవర్గం గా ఉన్న రామన్నపేట యధావిధిగా కొనసాగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది రామన్నపేట మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలు ఉన్నటువంటి ప్రాంతం ఇట్టి విషయంపై అతి త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రులను కలవనున్నాము మీ నగర కంటి మొగులయ్య ఎస్సి మోర్చా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి

# చింతలపాలెం తహశీల్దార్ గా బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి

చింతలపాలెం, మార్చి 31 (ప్రజా జ్యోతి): చింతలపాలెం మండల నూతన తహశీల్దార్ గా బుసిరెడ్డి రామకృష్ణారెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు నడిగూడెం తహశీల్దార్ గా పనిచేసిన ఆయన, బదిలీపై చింతలపాలెం కు వచ్చారు. గతంలో మునగాల తహశీల్దార్ కార్యాలయంలో కూడా సేవలందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజా సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని తక్షణ పరిష్కారం దిశగా పనిచేస్తానన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు పారదర్శకంగా, వేగవంతంగా అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. మండలంలో భూసంబంధిత సమస్యలు, పాసుబుక్స్, ధరణి అంశాలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతానన్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి నేరుగా తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. కాగా, ఇక్కడ తహశీల్దార్‌గా పనిచేసిన సోమపంగు సూరయ్య నడిగూడెం తహశీల్దార్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.



# ముగ్గురు పేకాట రాయుళ్ల పట్టివేత

**మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ మండలం నందిపాడు గ్రామ శివారులో బుధవారం ముగ్గురుపేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 3,200 నగదు, షిఫ్ట్ కారు, మొబైల్ స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందిపాడు గ్రామ శివారులోని చిమట జానయ్య పొలం సమీపంలో ఉన్న ఖాళీ గుట్ట పక్కన కొందరు పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో దాడి చేసి నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పేకాట ఆడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ ఎం.లక్ష్మయ్య హెచ్చరించారు.

# ఈ నెల 2 న నిర్వహించే గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

### గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ పై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ నుండి జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

**నల్గొండ మార్చి 31(ప్రజా జ్యోతి ప్రతినిధి):**

ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 న నిర్వహించే గ్రామ, మున్సిపల్ వార్డు సభలకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. గ్రామ, మున్సిపల్ వార్డు సభల నిర్వహణ విషయమై మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క







హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులతో ఇదే విషయమై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం గ్రామ, మున్సిపల్ వార్డు సభలు నిర్వహించాలని, ఈ గ్రామ, వార్డు సభలకు స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, పార్లమెంట్ సభ్యులు, తదితరులు అందర్నీ ఆహ్వానించాలన్నారు. గ్రామ సభలో వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని చెప్పారు. గ్రామసభకు హాజరయ్యే వారి కి అవసరమైన టెంటు, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలని, ఆయా పథకాల కింద లబ్ధిదారులను గుర్తించి వారి ద్వారా వారు పొందిన లబ్ధిపై మాట్లాడించాలన్నారు. గ్రామసభల నిర్వహణ వివరాలన్ని రిపోర్టు రూపంలో డాక్యుమెంటేషన్ చేసి పంపించాలని తెలిపారు. గ్రామసభ సక్రమ నిర్వహణకు గాను ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, గ్రామ సభకు సంబంధించి గ్రామ అధికారులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని అన్నారు. గ్రామ సభలలో భాగంగా ఆయా పథకాల కింద లబ్ధిదారులకు లబ్ధిని కల్పించే పత్రాల పంపిణీ ఏర్పాటు చేసుకోవాలని, గ్రామసభల ను సవ్యంగా నిర్వహించేందుకు తక్షణమే మండల స్థాయిలో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామ, వార్డ్ సభలను పకడ్బందీగా నిర్వహించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఒకేలా ఉండేలా చూడాలని, జిల్లా మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సర్పంచులు, ఇతర ప్రజా ప్రతినిధులు అందరిని గ్రామ సభలకు పిలవాలని, ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల కింద లబ్ధి పొందిన లబ్ధిదారుల పేర్లన్నీ చదివి వినిపించాలని, ముఖ్యంగా రైతు భరోసా, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ జీవిత బీమా, పాఠశాల విద్యార్థులకు అల్పాహార పథకం వంటి వాటన్నిటిపై తెలియజేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆయా శాఖల సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లు, అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, సిపిఓ శ్రీనివాస్ నాయక్, గృహ నిర్మాణ పిడి రాజ్ కుమార్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్ మార్చి 31 (ప్రజా జ్యోతి)**

నూతన పాలకవర్గం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కోరారు.మంగళవారం 2026-27 ఆర్థిక సంవత్సరం అంచనా బడ్జెట్ పై హుజూర్ నగర్ మున్సిపాలిటీ లో సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ నిధులను సక్రమంగా వినియోగించి సత్ఫాలితాలు రాబట్టలని కోరారు. మున్సిపాలిటీ 2026 -27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.33 కోట్లతో బడ్జెట్ రూపొందించడం జరిగిందని వివరించారు. హుజుర్నగర్ మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేసుకునేందుకు పాలక వర్గం కృషి చేయాలన్నారు. వార్డులలో ఉన్న సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరించేందుకు యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు పోవాలని సూచించారు. ప్రాధాన్యత అంశాలైన త్రాగునీరు, పరిశ్శుధ్యం, రోడ్లకు సంబంధించిన పనుల కోసం ప్రత్యేక గ్రాంట్ల నిధులను వినియోగించుకుని పూర్తి చేయాలని తెలిపారు. రానున్న వేసవికాలం దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న మోడల్ కాలనీలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆర్డిఓ కు సూచించారు వార్డులలోని ముఖ్యమైన ప్రదేశాలలో వీధిలైట్లు ఏర్పాటు చేస్తే మహిళ భద్రత కల్పించడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక




మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల కార్యక్రమాన్ని మున్సిపాలిటీలలో సమర్ధవంతంగా నిర్వహించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలని ఆయన సూచించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వార్డుల్లో పర్యటించి కాలనీల్లో చెత్త తొలగింపు, డ్రైనేజీల శు భ్రపరచడం, రోడ్లను శుభ్రంగా ఉంచడం వంటి పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టాలని తెలిపారు. పట్టణాన్ని పరిశుభ్రంగా మరియు అందంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ అధికారులు,



ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు, మున్సిపల్ చైర్ పర్సన్ దొంతగాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ కవిత, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన కొండమల్లేపల్లి ఈద్గాహ్ కొత్త కమిటీ

కొండమల్లేపల్లి, మర్చి 31,(ప్రజాజ్యోతి):

పట్టణంలోని మదీనా మస్జిద్‌లో ఈద్గాహ్ కమిటీ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. పెద్దల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో కొత్త కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఈద్గాహ్ సదర్‌గా మౌలానా సలాం, నాయబ్ సదర్‌గా మొయినోద్దీన్ (టెంట్ హౌస్), సెక్రటరీగా మౌలానా శుకుర్, నాయబ్ సెక్రటరీగా మహమ్మద్ రఫీ (ఫుట్‌వేర్), క్యాషియర్‌గా మౌలానా సాదిక్ అలీ ఎంపికయ్యారు. సలహాదారులుగా నజీర్ మౌలానాను నియమించారు.కమిటీ సభ్యులుగా ముజీబ్, ఆరీఫ్, ఖాదర్ అలీ, అల్తాఫ్, సయీద్ (బైక్ మెకానిక్), ఖలీమ్, జమాల్ (కండక్టర్), ఎస్‌కే రషీద్, మెహరాజ్‌లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో నూరువుద్దీన్ సాబ్, డాక్టర్ నిరంజన్, సలాం సాబ్, లతీఫ్, అలీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. కొత్త కమిటీ ఈద్గాహ్ అభివృద్ధికి కృషి చేయాలని పెద్దలు ఆకాంక్షించారు.



# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం

## మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు

## బొల్లెపల్లిలో ఏచ్ఎండీఏ నిధులతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**భువనగిరి,రూరల్ మార్చ్ 31**

(ప్రజాజ్యోతి)కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి,సాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులతో,గ్రామాన్ని సర్వాంగ సుందరంగా అభివృద్ధి చేస్తున్నారని భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనుకుంట్ల రేఖా బాబురావు అన్నారు.మంగళవారం భువనగిరి మండలపరిధిలోని బొల్లెపల్లి,గ్రామంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహాకారంతో ఏచ్ఎండీఏ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి తోనే సాధ్యమ న్నారు.రాష్ట్ర అభివృద్ధి చెందాలంటే పల్లెలే పట్టు కొమ్మలని అలాంటి పల్లెల్లో అభివృద్ధి పనులను పట్టించుకోకుండా గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యం చేయడమే కాకుండా గత పది సంవత్సరాల నుండి కూడా గ్రామ పంచాయితీకి అరకొర నిధుల వలన అభివృద్ధి జరగడం లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ద్వారా వచ్చిన డబ్బుల ద్వారానే గ్రామాలలో పనులు



జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డమీద చంద్రకళ వీరస్వామి గౌడ్, రెడ్డి సంఘం అధ్యక్షులు జిట్టా కృష్ణా రెడ్డిరెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కనుకుంట్ల కొండల్,గుండు కిష్టయ్య,ఇంద్రమ్మ కమిటీ నెంబర్ మాద సత్యనా రాయణ,హనుమాన్ యూత్ అధ్యక్షులు బుంగపట్ల రమేష్, మాజీ వార్డ్ మెంబర్ బద్దం సంపత్ రెడ్డి, దాసరి బాల్ కుమార్,గడ్డమీద స్వామి,జిట్ట నర్సిరెడ్డి, పిన్నింటి వెంకటరెడ్డి అశోక్ రెడ్డి, గంగుల కిష్టయ్య  పన్నీరు వెంకటేష్, దొడ్డి లలిత,దాసరి లక్ష్మమ్మ,వనం అండమ్మ,బుంగపట్ల పుష్పమ్మ,దొడ్డి మల్లమ్మ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మోత్కూర్ డ్రైవర్లకు అవగాహన సదస్సు

**మోత్కూరు మార్చి 31 (ప్రజాజ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ పట్టణంలోని బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా వద్ద మంగళవారం పోలీసులు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్లు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వాహనదారులు తప్పనిసరిగా నంబర్ ప్లేట్ సరిగా ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. అలాగే కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ లేకుండా ప్రయాణించరాదని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్, ఏఎస్ఐ వెంకన్నతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ వార్తకు సంబంధించిన ఫోటో పంపించండి

# అరైవ్ అలైవ్ లో భాగంగా డ్రైవర్లకు ఉచిత కంటి శిబిరం

**కొండమల్లేపల్లి, మార్చి 31(ప్రజాజ్యోతి):**

మల్లేపల్లి మండల కేంద్రంలోని చిన్న అడిషర్ల పల్లి గ్రామపంచాయతీ ధ్వని ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి రోడ్డు ప్రమాదాల నివారణకు మరియు ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న “అరైవ్ అలైవ్” కార్యక్రమంలో భాగంగా కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా డ్రైవర్ల కోసం ప్రత్యేకంగా ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వాహనం నడిపే సమయంలో స్పష్టమైన కంటి చూపు ఎంత










ముఖ్యమో దృష్టిలో ఉంచుకుని ఈ శిబిరాన్ని నిర్వహించారు.నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్లకు దూరం, సమీప చూపు (విజన్ టెస్ట్), కలర్ విజన్, కంటి ఒత్తిడి పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా రాత్రి సమయంలో వాహనం నడిపే వారికి నైట్ విజన్ సమస్యలపై ప్రత్యేక సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ మాట్లాడుతూ, “డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే ప్రమాదాలకు దారి తీస్తుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో కంటి పరీక్ష చేయించుకోవడం అవసరం. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య” అని తెలిపారు.ఈ ఉచిత శిబిరానికి ఆటో, లారీ, ట్రాక్టర్ మరియు ఇతర వాహనదారులు పెద్ద సంఖ్యలో హాజరై పరీక్షలు చేయించుకున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు పోలీసులు తెలిపారు.అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తూ అధికారులు మాట్లాడుతూ, నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని పేర్కొన్నారు.డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసట లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు.అలాగే ప్రమాద సమయంలో ప్రాణాలను రక్షించేందుకు సీపీఆర్ పై డాక్టర్లు ప్రాక్టికల్ అవగాహన కల్పించారు. “సురక్షిత ప్రయాణం -- సంతోషకర గమ్యం” అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతామని డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ నవీన్ కుమార్, ఎస్సై రమేష్, రిటైర్డ్ సీఐ అంజయ్యతో పాటు ఇతర పోలీస్ అధికారులు, వైద్య బృందం, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# సాగర్ సందర్శించిన ఏ ఎస్ ఓ ల బృందం

**నాగార్జునసాగర్,మార్చి,31 ప్రజా జ్యోతి**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జున సాగర్ ను మంగళవారం అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్స్ బృందం ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ అమర్జిత్ సింగ్ ఆధ్వర్యంలో 70 మంది సందర్శించారు.వారం రోజులుగా హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో శిక్షణ పొందుతూ భారత్ దర్శన్ లో భాగంగా సాగర్ కి చేరుకున్న వీరికి ప్రోటోకాల్ ఆర్ ఐ దండ శ్రీనివాస్ రెడ్డి స్వాగతం పలికారు అనంతరం వీరు టూరిజం లాంచీలో నాగార్జునకొండ మ్యూజియాన్ని నాగార్జునసాగర్ డ్యామ్ ను సందర్శించారు అనంతరం బుద్ధవనము లోని బుద్ధ చరితవనం,జాతకవనంధ్యానవనం,స్థూపవనాలను సందర్శించి మహాస్తూపం సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించారు.వీరికి బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రులు బుద్ధ దమ్మం గురించి వివరించారు,అనంతరం మహాస్థూపం ధ్యాన మందిరంలో వీరిచే ధ్యానం చేయించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జున కొండ, నాగార్జునసాగర్ డ్యాం,బుద్ధవనం విశేషాలను వివరించారు.







# పిఏసిఎస్ ఆధ్వర్యంలో రైతులకు రూ.70 కోట్ల చెల్లింపులు - ఇంచార్జ్ కె. వెంకట్ రెడ్డి



భూదాన్ పోచంపల్లి, మార్చి 30 (ప్రజాజ్యోతి)

పురపాలక కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పర్సన్ ఇంచార్జ్ కె. వెంకట్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత ఖరీఫ్ సీజన్‌లో పిఏసిఎస్ ద్వారా సుమారు 28 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి, రూ.70 కోట్లకు పైగా రైతులకు చెల్లింపులు చేసినట్లు తెలిపారు. రాబోయే రబీ సీజన్‌కు రైతులు అన్ని విధాలుగా సిద్ధంగా ఉండాలని సూచించారు. అలాగే, పిఏసిఎస్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని రైతులు తమ పంటను నేరుగా విక్రయించుకోవాలని, దళారుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈవో బాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ బొనగిరి డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, సర్పంచులు చుక్క శోభా శంకర్, గోరుగంటి సువర్ణ రవీందర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొట్టం కరుణాకర్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్ర రెడ్డి, సిబ్బంది శ్రీధర్ రెడ్డి, నాని రెడ్డి, రైతు బొక్క బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రారంభం

మునగాల మార్చి 31 ప్రజా జ్యోతి

స్థానిక తెలంగాణ మోడల్ స్కూల్ మునగాల నందు ఈ విద్యా సంవత్సరం నూతనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ మండల విద్యాధికారి పి వెంకటేశ్వర్లు నేడు ప్రారంభించారు. పిఎం శ్రీ పథకంలో భాగంగా 16 మంది బాలికలు 16 మంది బాలురతో యూనిట్ ప్రారంభించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ తెలిపారు. స్కౌట్స్ మాస్టర్ గైడ్ టీచరు తో పాటుగా 32 మంది విద్యార్థులకు ఇందుకు సంబంధించిన యూనిఫార్మ్ మంజూరైనట్టు తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ఎంఈఓ మరియు స్థానిక ఎస్సై ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో పుస్తకాల ద్వారా నేర్చుకోలేనటువంటి జీవితపు విలువలైన వినయ విధేయతలు, క్రమశిక్షణ, సేవాభావం, సమయపాలన, శరీరక మానసిక దృఢత్వం, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు జాతీయ సమైక్యత సమగ్రత కాపాడినందుకు అవసరమైన ఉత్తమ బాధ్యతాయుత లక్షణాలు పెంపొందించుకోగలుగుతరన్నారు. ప్రిన్సిపల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు..




# హనుమాన్ శోభా యాత్రను శాంతియుతంగా జరుపుకోవాలి

## డీఎస్పీ శివరాం రెడ్డి

## నిర్వాహకులకు మరియు ప్రజలకు సూచనలు..

## నిర్వాహకుల మరియు ప్రభుత్వ అధికారులతో సమన్వయ సమావేశం

## మతసామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలి

## ఆర్డిఓ అశోక్ రెడ్డి

నల్గొండ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి)

రాబోవు హనుమాన్ జయంతి పురస్కరించుకొని నల్గొండ పట్టణంలో నిర్వహించబోయే శోభా యాత్ర ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని నల్గొండ ఆర్డిఓ అశోక్ రెడ్డి మరియు డిఎస్పీ శివరాం రెడ్డి కోఆర్డినేషన్ మీటింగ్లో కోరారు. ఈ యాత్ర విజయవంతం కావడానికి పోలీస్ శాఖ, ఇతర ప్రభుత్వ విభాగాలు మరియు శోభా యాత్ర నిర్వాహక కమిటీల మధ్య సమన్వయం అత్యవసరమని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా, శోభా యాత్ర నిర్వహించే కమిటీలు తప్పనిసరిగా రూట్ మ్యాప్, సమయం మరియు పాల్గొనే వాహనాల వివరాలతో పోలీస్ శాఖ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. నిర్ణయించిన మార్గంలోనే యాత్ర సాగాలి. ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా కేటాయించిన సమయానికే యాత్రను ప్రారంభించి, ముగించాలి. ప్రతి కమిటీ కనీసం 20 నుండి 50 మంది వాలంటీర్లను నియమించుకోవాలి. వీరు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ క్రమశిక్షణను పర్యవేక్షించాలి. వాలంటీర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు లేదా ప్రత్యేక బ్యాడ్జీలు ధరించాలి.

గౌరవ కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్ణీత డెసిబుల్స్ లోపు మాత్రమే సౌండ్ సిస్టమ్స్ వాడాలి. అశ్లీలమైన లేదా రెచ్చగొట్టే పాటలు ప్లే చేయరాదు. ఇతర మతాలను లేదా వర్గాలను కించపరిచేలా నినాదాలు చేయడం, బ్యానర్లు కట్టడం నిషిద్ధం. సోషల్ మీడియాలో వచ్చే పుకార్లను నమ్మవద్దు మరియు తప్పుడు సమాచారాన్ని షేర్ చేయవద్దు. ఏవైనా అనుమానాస్పద అంశాలు ఉంటే వెంటనే 100 కి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలి. విద్యుత్ శాఖ (టి ఎస్ ఎస్ పి డి సి ఎల్) మున్సిపల్ మరియు ఆరోగ్య శాఖ అధికారులతో ఇప్పటికే సమన్వయ సమావేశాలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ తీగలు తగలకుండా, త్రాగునీటి సౌకర్యం మరియు అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాము.






నల్గొండ పట్టణ గౌరవాన్ని కాపాడుతూ, మతసామరస్యంతో ఈ పండుగను జరుపుకోవాలని కోరుతున్నాము. చట్టాన్ని అతిక్రమించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నిర్వాహకులు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలి అని డిఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు ఎస్ఐ సైదులు నిర్వాహకులు ఎలిజాల నరసింహ, ప్రకాష్ రెడ్డి మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించి క్షేమంగా ఇంటికి చేరుకోండి..!

## ఉల్లంఘిస్తే యమలోకానికి వెళ్తారు ...!

## - డీఎస్పీ కే.రాజశేఖర్ రాజు

## యమధర్మరాజు వేషాలతో పోలీసుల వినూత్న ప్రచారం

మిర్యాలగూడ, మార్చి 31,( ప్రజాజ్యోతి ):

రోడ్డు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరుకుంటారా... లేక నిబంధనను ఉల్లంఘించి యమపురికి చేరుకుంటారా అంటూ.. మిర్యాలగూడ పట్టణంలో డిఎస్పి కె.రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో పోలీసులు కళాకారులతో యమధర్మరాజు, చిత్రగుప్తుడు,యమభటుల వేషధారణలో వినూత్నంగా వాహనదారులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు అరైవ్ - అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా కళాకారులతో వేషధారణ వేయించి తొందరగా అర్థమయ్యేలా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి రాజశేఖర్ రాజు మాట్లాడుతూ రోడ్లపై వెళ్లే ప్రతి వాహనదారుడు తమకోసం ఇంటిదగ్గర కుటుంబం ఎదురుచూస్తూ ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలన్నారు. మద్యం, మాదకద్రవ్యాలు తాగి వాహనాలు నడపకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులకు కేసులు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు నాగభూషణరావు, సోమ నరసయ్య, పి ఎన్ డి ప్రసాద్, ఎస్సైలు సైదిరెడ్డి, రాంబాబు, లక్ష్మయ్య, శ్రీను నాయక్, రమేష్, సైదయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ఐపీఎల్ నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ పై కఠిన చర్యలు

## ఎస్సై ప్రవీణ్ కుమార్

మునగాల మార్చి 31 ప్రజా జ్యోతి

ఐపీఎల్ మ్యాచ్ లు జరుగుతున్న నేపథ్యంలో మునగాల మండల యువతకు మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కీలక సూచనలు చేశారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే ఆశతో యువత, విద్యార్థులు అక్రమ ఐపీఎల్ బెట్టింగ్ యాప్‌లకు బానిసలవుతున్నారని, దీంతో అప్పులపాలు కావడంతో పాటు ప్రాణాలకు ముప్పు



తెచ్చుకుంటున్నారని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వెనుక ప్రమాదకర మాల్‌వేర్ ఉండే అవకాశం ఉందని, ఫేక్ లింక్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ ఖాతా వివరాలు సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి యువత, విద్యార్థులు ఇలాంటి యాప్‌లకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా బెట్టింగ్ ఆడుతున్నా లేదా నిర్వహిస్తున్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే తల్లిదండ్రులు కూడా తమ పిల్లలపై పర్యవేక్షణ ఉంచి, బెట్టింగ్ వంటి అలవాట్లకు దూరంగా ఉంచాలని కోరారు.

# నగర ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చూడాలి

మున్సిపల్ కమిషనర్ పర్యటన -

డివిజన్లలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి...

నల్గొండ టౌన్ మార్చి 31 (ప్రజా జ్యోతి)

రానున్న వేసవి కాలం దృష్ట్యా నగర ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా మరియు నీటి వృథా కాకుండా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని నగర పాలక సంస్థ కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా 48, 38 ,39 వ డివిజన్లలలో పర్యటించడం



జరిగింది. అదే విదంగా సంబంధిత డివిజన్లలో జరిగే శానిటేషన్ కార్యక్రమాలను, ఇంటింటి చెత్త సేకరణ, డ్రైన్లలో సిల్ట్ తీయు కార్యక్రమాలను పరిశీలించడం జరిగింది అని అన్నారు.



# పోచంపల్లిలో తప్పుడు ప్రచారంపై భారత వాసుదేవ్ హెచ్చరిక

భూదాన్ పోచంపల్లి, మార్చి 31 (ప్రజాజ్యోతి)

పోచంపల్లి పట్టణంలో తాను ఇంకా పట్టణ అధ్యక్షుడిగా కొనసాగుతున్నానని లవ కుమార్ చేస్తున్న ప్రచారం అసత్యమని చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత వాసుదేవ్ పేర్కొన్నారు. జిల్లా మరియు రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మారిన నేపథ్యంలో పాత పదవులు చెల్లవని తెలిసినప్పటికీ, ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ఈ ప్రచారం కొనసాగుతున్నదని ఆయన విమర్శించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో లవ కుమార్ నిర్ణయించిన నాలుగు వార్డుల్లో పార్టీ అభ్యర్థులు ఓటమి పాలయ్యారని, ఆ వైఫల్యాన్ని ఇతరులపై మోపడం మరియు వ్యక్తిగతంగా తనను లక్ష్యంగా చేసుకోవడం దురుద్దేశపూర్వకమని వాసుదేవ్ అన్నారు. తనకు అప్పగించిన 12 మరియు 13 వార్డుల ఇన్‌చార్జ్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి, ఆ వార్డుల్లో కౌన్సిలర్లను గెలిపించామని ఆయన పేర్కొన్నారు. ఇక తన వ్యక్తిగత ఫోన్‌ను చట్టవిరుద్ధంగా ట్యాప్ చేయడం, గోప్యతను ఉల్లంఘించడం వంటి చర్యలు తీవ్రంగా ఖండనీయమని, ఇవి భారత రాజ్యాంగం ప్రకారం నేరాలేనని ఆయన అన్నారు.

అలాగే ఎలాంటి నోటీసు ఇవ్వకుండా, వివరణ కోరుకోకుండా



తీసుకున్న నిర్ణయాలు చట్టపరంగా చెల్లవని, అవి సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. కాబట్టి సంబంధిత వ్యక్తులు వెంటనే తప్పుడు ప్రచారాన్ని నిలిపివేయాలని, లేకపోతే సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని భారత వాసుదేవ్ హెచ్చరించారు.

# ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

నూతనకల్..మార్చి 31 (ప్రజాజ్యోతి):

అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ శ్రీనివాసరావు, ఎస్సై నాగరాజు హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని వెంకేపల్లి, తాళ్లసింగారం, యడవెల్లి, గుండ్లసింగారం గ్రామాల గుండా ప్రవహించే పాలేరు వాగు నుంచి ఇసుకను రాత్రి వేళలో అక్రమంగా తరలిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ట్రాక్టర్లు వెళ్లకుండా గాతులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరిగా పొందాలని సూచించారు.. కాదని ఇష్టానుసారంగా అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణాకు పాల్పడితే వాల్టా చట్టం ప్రకారం కఠిన



చర్యలు తప్పవని వారు హెచ్చరించారు.. కేసు నమోదు చేసి వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక కావలసినవారు ఆన్లైన్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ హసన్, జిపిఓలు హుస్సేన్, నరసింహారావు, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు...

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

కరీంనగర్,

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి( సీఐడీ నోటీసులు ఇచ్చింది. కౌశిక్ రెడ్డితో పాటు మరో 20 మందికి సీఐడీ అధికారులు నోటీసులు అందజేశారు. ఏప్రిల్ 4న హైదరాబాద్‌లో విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. జనవరి 29న సమ్మక్క – సారలమ్మ జాతర సందర్భంగా హుజురాబాద్‌లో కౌశిక్ రెడ్డి హంగామా చేసిన విషయం తెలిసిందే. రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. దీంతో కౌశిక్ రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. హుజురాబాద్‌లో నమో దైన కేసును ప్రభుత్వం సీఐడీకి బదిలీ చేసింది. ఈ కేసుపై సీఐడీ అధికారుల దర్యాప్తు కొనసాగుతోంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు నోటీసు లు ఇచ్చిన సీఐడీ.. ఏప్రిల్ 4న హైదరాబాద్ లక్డీకాపూల్‌లో ఉన్న సీఐడీ కార్యాల యంలో విచారణకు హాజరుకావాల్సిందిగా స్పష్టంగా పేర్కొంది. సమ్మక్క–సాలరమ్మ జాతర సందర్భంగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన అనుచరులు కూడా ఆందోళన చేశారు. దీంతో వారందరినీ హుజురాబాద్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి నోటీసులు ఇచ్చారు సీఐడీ అధికారులు. దాదాపు 20 మందికి నోటీసులు అందజేశారు. సీఐడీ నోటీసులపై ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వేధిస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నందుకే సీఐడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

# కల్తీసారా తాగొద్దంటే బద్నాం చేస్తారా?..

## ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్

హైదరాబాద్,

తనపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆరోపించారు. కల్తీసారా తాగకండి అంటే తనను బద్నాం చేస్తారా? అంటూ తనపై దుష్ప్రచారం చేస్తున్నవారిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులకు ప్రైవసీ అనేది లేకుండా పోయిందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఆదివాసీలు లిక్కర్ తయారుచేస్తే తప్పా? కార్పొరేట్ కంపెనీలు చేస్తే కరెక్టా? అని ఆయన ప్రశ్నించారు. ఇప్పసారాకు 3 వేల ఏళ్ల చరిత్ర ఉందని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇప్పసారా ఇండియన్ లిక్కర్ అని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా సినీతారలపై అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను డ్రగ్ టెస్ట్ చేయించుకున్నానని.. అలాగే సినీతారలు కూడా టెస్ట్ చేయించుకోవాలని ఆయన సూచించారు.